కామెడీ కథ

# మిస్టర్ గుర్నాధం- ఎం.బి.బి.ఎస్

**'మిస్టర్ గుర్నాధం, ఎం.బి.బి.ఎస్'- ఇదేంటి హీరోకి గుమాస్తా పేరు పెట్టి, ఎం.బి.బి.ఎస్. అంటాడేమిటి ఈ రచయిత అనుకుంటు న్నారా? నాకు తెలుస మీకు అటువంటి అనుమానం తప్పకుండా వస్తుందని! అందుకే గుర్నాధం కథ సొంతంగా మీకు చెప్పా( ుకుంటున్నాను- శ్రద్ధగా వినండి. సారీ చదవండి!**

ఆరేళ్ళ క్రితం అమలాపురంలో బస్సెక్కి- తిన్నగా భాగ్యనగరం వచ్చిపడ్డాడు గుర్నాధం, గుమాస్తా ఉద్యోగంలో చేరడా నికి. ఆరోజే ఓ ఖచ్చితమైన నిర్ణ ంం తీసుకున్నాడు, ఛస్తే హైద్రాబాద్ అమ్మాయిని పెళ్లి చేసుకోకూడదని!

జీన్ డ్రెస్సుల్లో అబ్బాయిలతో సమాన గా పరుగులు తీసి బస్సులందుకుంటూ, ఫు ో ర్డ్‌ల మీద వ్రేలాడుతూ, గలగల ఇంగ్లీషు ( చేసే నగరం అమ్మాయిల్ని చూసి జడుపు జ్వ( తెచ్చుకున్నాడు గుర్నాధం! అసలు వీళ్ళు ( లు వంచి తాళి కట్టించుకుంటారా, ఒకవేళ క ంచు కున్నా తమ ముందు మొగుళ్ళని తల ఎత్త ్తారా?

అందుకే ఆఫీస్‌లో పెళ్లికొడుకు వున్నా ని తెలుసుకుని లోకల్ వాళ్ళు ఎవరయినా వ ''సారీ, నాకు 'సిరి' అనే మరదలుంది. ( నాకో సమే పుట్టిందని మా బామ్మ చెబుతూ వుంటుంది!'' అని కట్టుకథ చెప్పి, కాఫీ గించి పంపించేసేవాడు.

అమలాపురంలో బామ్మలు, బాబా యిలు, పిన్నులు, అత్తలు, మామలు వగైరా వగైరా వరసల వాళ్ళందరూ పాతికమంది దాకా వుండే ఉమ్మడి కుటుంబంలో పాతికేళ్ళు ఉక్కిరిబిక్కిరిగా పెరి గిన గుర్నాధంకి ఫ్రీగా (చవగ్గా అని కాదు) పిట్టలా, బాధ్యత లేకుండా ఎగురుతూ ( ారేళ్ళు హాయిగా గడపాలనుంది, పెళ్ళిమాట త( ెట్టు కుండా!

అయితే గుర్నాధం పాలిట మీసాలు( విలన్ (వాంప్ అందామా?) గంగా భాగీరధీ స ానురా లయిన వాళ్ళ బామ్మ, అతని సరదాలకి, ంతోషా లకి కాలు అడ్డం పెట్టింది. ఆవిడ బాల్చీ న్నేసే ప్రయత్నంలో, ''ఆయన పేరింటిగాడు గుర్నాధం పెళ్లి కళ్ళ చూడకుండా ఈ గ వెళ్ళదు. వెళ్ళినా గబ్బిలంలా చూరునే ప ుకు వ్రేలాడుతుంటుంది!'' అంటూ ఇంటి ాదిని బెదిరించింది.

టెలిగ్రాం మీద టెలిగ్రాంలు గుప్పిం( ుర్నా ధంని అమలాపురం రప్పించారు ఇంట్లో ళ్ళు. మేనరికాలు లేకపోవడంతో బయట సం ధాలు చూడటం మొదలెట్టారు.

గుర్నాధంని స్కూల్లో అంతా 'పప్పు ద్ద' అని పిలిచేవాళ్ళు! చలిమిడి ముద్దకు, బ ెలు, బుగ్గలుగా అద్దినట్లుంటాడు గుర్నాధం. ర్నాధం మొహం చూస్తే గుళ్ళో అడుక్కునే వాడు కూడా 'గుర్రు'మంటాడు. అందుకే కనీసం తన భార్య అయినా తనని చూసి హడలిపోవాలని, కళ్ళతో ఆజ్ఞాపించగానే అగ్గగ్గలాడుతూ అన్నీ అందించే అమాయకురాలయి వుండాలని గుర్నాధం కోరిక!

అందుకే పెళ్లిచూపుల్లో అమ్మాయి చురుగ్గా వున్నా, సూటిగా తన కళ్ళల్లోకి చూసినా, రెండు ముక్కలు మాట్లాడినా, అధునాతనంగా అలంక రించుకుని వున్నా, ''పిల్ల నాకు నచ్చలేదు'' అంటూ తెగేసి చెప్పేసేవాడు గుర్నాధం.

''ఏ పిల్లనయినా నచ్చుకోరా? నీ పప్పన్నం గుప్పెడు తిని గుటుక్కుమంటానురా'' అంటూ గుర్నాధం గడ్డం పట్టుకు పీకేది బామ్మ!

పదకొండో సంబంధం పట్టెసీమకి పదిమైళ్ళ దూరంలో వున్న పల్లెటూరు నుంచి వచ్చింది.

ఆ అమ్మాయి కాలి బొటన వేలు కూడా కని పించనీయకుండా చిలకాకు పట్టుచీర కట్టుకుని చాపమీద, నేలలోకి చూపులు గుచ్చేసుకుని కూర్చుంది.

గుర్నాధం ప్రశ్నలకి 'ఆ', 'ఊ' అంటూ బుర్రాడించింది. తల ఎత్తనయినా లేదు! తను చూసిన మహా పట్నం 'పోలవరం'. పదహారేళ్ళొచ్చినా ఇంకా రైలెక్కింది లేదు. చదివింది పదయినా, పాసయింది ఏడే!

గుర్నాధంకి ఆ అమ్మాయే తనకి తగిన జోడీ అనిపించింది. ''మీ పేరు?'' ఉత్సాహంగా ముందుకు వంగుతూ అడిగాడు.

''సిరి''

ఆ పేరు వినగానే తన స్వప్నసుందరి కళ్ళ ముందు సాక్షాత్కరించినట్లయింది గుర్నాధంకి.

''సౌందర్యలహరి...'' అంటూ హుషారుగా బొంగురుగొంతు విప్పబోయి తనని తాను అతి కష్టం మీద నిగ్రహించుకున్నాడు.

గుర్నాధంకి, సిరికి పెళ్ళయిపోయింది!

పెళ్లిపందిట్లో గుండ్రాయిలా తిరిగింది గుర్నాధం బామ్మ!

రాజమండ్రిలో రైలెక్కడానికి తెగ కంగారుప డింది సిరి. రైలుకి, ప్లాట్‌ఫాంకి మధ్య కాలు ఇరు క్కుపోతుందేమో అని భయం! రైలు చప్పుడికి కుదుపులకి హడలిపోతూ రాత్రంతా చెవులు మూసుకుని మోకాళ్ళ మీద కూర్చునే వుంది.

సికింద్రాబాద్ స్టేషన్ బయటకు రాగానే క్రిక్కి రిసిన జనాన్ని, వందల సంఖ్యలో వున్న ఆటోలని బస్సుమీద బస్సు పెట్టినట్లున్న డబుల్ డెక్కర్లని చూసి కళ్ళు తిరిగి పడబోయింది. అంత జనంలో తనని చేయిపట్టు కుని నడిపిస్తున్న గుర్నాధం గొప్ప హీరోలా కనిపించాడు ఆమె కళ్ళకి!

కొత్త కాపురం గొప్ప సర దాగా వుంది గుర్నాధంకి. అక్ష రాలా తను కోరుకున్న గుణాలున్న అమ్మాయే పెళ్ళాం అయింది. తను కూర్చోమంటే కూర్చుం టుంది, నించోమంటే నించుంటుంది. తను చెప్పిందే వేదం!

''ఆఫీసులో ఈరోజెంత పనో తెలుసా? పది పేజీలపైనే రాసుంటాను అదీ ఇంగ్లీషులో'' అని గుర్నాధం గొప్పగా చెబితే,

''అయ్యో! అంతంత రాయకండి. నాకు ఏడో ఎక్కం రాస్తేనే వేళ్ళు కాయలు కాచేవి'' అంటూ గుర్నాధం వేళ్ళను పెదవులకు ఆనించు కునేది సిరి.

''ఈరోజు ఆఫీసులో ఎంత జనం! నేనొక్క డినే పాతిక మందికి సమాధానం చెప్పాల్సి వచ్చింది'' అని గుర్నాధం అన్నప్పుడు, చప్పున తన నాజూకైన వేళ్ళతో అతని గొంతు మీద సుతా రంగా రాస్తూ-

''గొంతుకి అంత శ్రమ ఇస్తే నామీద ఒట్టే! అరగంట సరిగమలు ఆలపిస్తేనే గొంతు జీర బోయి మిరియాల కషాయం తాగవలసి వచ్చేది నాకు!'' అంటూ కళ్ళనీళ్ళు పెట్టుకునేది సిరి.


''మా ఆఫీసర్‌కి ఏమీ తెలియదు. పనంతా

నా నెత్తిన వేసుకోక తప్పదు'' అంటూ ఆ…ము
నుంచి వస్తూనే గుర్నాధం తలపట్టుకు
కూర్చుంటే, వద్దంటున్నా వినిపించుకోకు…డా
కుంకుడుకాయ రసంతో గుర్నాధం తల…,
నుదిటికి సీసాడు అమృతాంజనం పట్టించి …వాళ్ళ
మిలటరీ మామయ్య పదేళ్ళ క్రితం తెచ్చి… దగ్గ
కప్పి పడుకోబెట్టేది.

''కూరలో ఇంత కారం వేశావేమిటి?
అంటూ గుర్నాధం అరచినప్పుడు,

''ఉండండి. దానిని పక్కకి పెట్టండి''
అంటూ అప్పటికప్పుడు రెండు బంగాళా…ం
పలు వేడివేడిగా వేయించి తెచ్చేది.

''ఎప్పుడూ కారం పెట్టిన కూరలూ, …పె
ట్టిన కూరలూ చేస్తావ్! మసాలా కూరలు
రావా?'' అంటూ విసుక్కునే
వాడు గుర్నాధం.



''పక్కింటి
పరిమళగారి
దగ్గర
నేర్చు
కుంటాలెండి''
అనేది సిరి.

''వద్దొద్దు.
ఆవిడ దగ్గరకెళ్ళొద్దు.
ఇవే బావున్నాయి''
అంటూ కంగారు
పడేవాడు గుర్నాధం.

ఆ పరిమళ
అన్నావిడ ఎం.ఎ.
చదివింది.
ట్యూషన్లు
చెప్పి డబ్బు
గడిస్తోంది.
ఇంట్లో సగం
పని మొగుడు
చెయ్యాల్సిందే!
అటువంటి
వాళ్ళ స్నేహం
వల్ల సిరి చెడిపోతుందని గుర్నాధం
భయం! అందుకే సిరికి లోకం తెలి
యకూడదని టీవీ కొనలేదు. సిరికి కూడా
మొగుడితోటిదే లోకం.

ఆరోజు రాత్రి ఎనిమిదింటికి ఇల్లు చేరి
గుర్నాధం, గుమ్మంలో ఎదురొస్తున్న గోవిం…న్ని
చూసి గతుక్కుమన్నాడు.

ఈ కలియుగ నారదుడు పనిగట్టుకుని …మ
ఇంటికి ఎందుకు వచ్చినట్టు?

''మీ పక్కింటి పరిమళగారి దగ్గర
మా పిల్లల్ని ట్యూషన్‌కి పెట్టాను.
బయట నీ నేమ్‌బోర్డ్ చూసి మీ ఇల్లు కనిపె
ట్టాను'' అమెరికాని కనుక్కున్న కొలంబస్‌లా
పోజుకొట్టాడు గోవిందం!

''కొంచెం కాఫీ తాగి వెళుదువుగానీ''
అంటూ గుర్నాధం మాట పూర్తి చేయక
ముందే-

''అన్నీ అయ్యాయి. గంటనుంచీ మీ
ఇంట్లోనే కూర్చుని వున్నాను. మీ ఆవిడని ఎక్క
డికీ తీసికెళ్ళవట? మా ఇంటికైనా తీసుకురా!''
అంటూ ట్యూషన్ అయిపో
వడంతో పిల్లల్ని తీసుకు
వెళ్ళిపోయాడు గోవిందం.

'ఈ గోవిందంగాడు
గంటసేపు సిరితో ఏం
మాట్లాడాడబ్బా?'
గుర్నాధం నోరు తెరుచు
కుని వుండగానే అతని
చేతిలో
టిఫిన్ డబ్బా అందుకుని లోపలికి వెళ్ళింది సిరి.

గుర్నాధం సోఫాలో కూర్చుని బూట్లు విప్పు
కుంటున్నాడు. అలవాటుగా, సిరి మంచినీళ్ళు
పట్టుకురాలేదు.

''దాహం'' అరిచినట్లుగా అన్నాడు
గుర్నాధం.

మంచినీళ్ళ గ్లాసు నెత్తిమీద మొట్టినట్లుగా
ఠంగుమంటూ టీపాయ్‌మీద పెట్టి విసురుగా వెళ్ళి
పోయింది సిరి.

ఎప్పటిలా- ''ఇంత ఆలస్యం అయిందేమి
టండీ? ఆఫీసులో పని ఎక్కువ వుందా? అలిసి
పోయారా? వేడినీళ్ళు బాత్‌రూమ్‌లో పెడతాను.
స్నానం చేస్తే ఒళ్ళు తేలిగ్గా వుంటుంది'' అంటూ
చేతులూ, బుగ్గలూ పుణకలేదు.

గుర్నాధంకి ఏదో కొత్తగా వుంది.
అంతకు మించి లోటుగా వుంది.

'సిరిలో ఈ అనూహ్య మార్పుకి
కారణం గోవిందంగాడు కాదుకదా! సందేహం
లేదు. ఆ అపర నారదుడు తమ కాపురంలో
నిప్పులు పోశాడు. సిరికి తన గురించి ఏదేదో
చెప్పేసి, సిరి మనసు విరిచేశాడు' పారపళ్ళు పట
పట కొరుక్కున్నాడు గుర్నాధం.

వంటింట్లో గిన్నెలకి ప్రాణాలు వచ్చినట్టుగా
కర్ణకఠోర శబ్దాలు!

''వేడి నీళ్లు బాత్‌రూమ్‌లో పెట్టావా సిరీ?''
గొంతులో నీరసాన్ని తెచ్చిపెట్టుకుని, సిరి
సింపతీ కొట్టేయాలని చూశాడు

మాచిరాజు కామేశ్వరరావు

గుర్నాథం.

''గ్యాస్ అయిపోయింది. ఈ పూటకి చన్నీళ్ళు చేస్తే ఒళ్ళు పొక్కిపోదు'' ఈటెల్లా దూసుకువచ్చాయి సిరి నోటివెంట మాటలు.

ఉస్సూరుమని చన్నీళ్ళే స్నానం చేస్తూ తన గురించి గోవిందం, పెళ్ళాంకి ఏం చెప్పి వుంటాడా అని ఆలోచిస్తున్నాడు గుర్నాథం.

పొద్దున్న పదకొండింటికి తను అటెండెన్స్ రిజిస్టర్‌లో సైన్ చేసి టీకి వెళ్ళాడు. క్యాంటీన్ అంతా సిగరెట్ పొగలు. తను దగ్గడం చూసి రాజారాం నవ్వుతూ- ''మన ఆఫీసులో టైపిస్ట్ లూసీ కూడా ఫంక్షన్స్‌లో మనతోపాటు సిగరెట్లు కాలుస్తుంది! మగాళ్ళంతా తాగుతారు. ఉన్న ఆడ టైపిస్టూ తాగుతుంది. తాగనిది ఒక్క గుర్నాథం మాత్రమే'' అన్నాడు.

''అలా అంటే అర్థం ఏమిటి? అటు ఆడాళ్ళూ తాగుతారు, ఇటు మగాళ్ళు తాగుతారు. అటూ ఇటూ కానివాళ్ళే తాగరనా?'' తన జోక్‌కి తనే భళ్ళుమని నవ్వుతూ అన్నాడు గోవిందం.

''నేనూ తాగగలను. ఆ వాసన ఇష్టం లేదు అంతే'' ఉక్రోషంగా అన్నాడు గుర్నాథం.

''ఏదీ? ఓసారి తాగి చూపించు'' సవాలు విసిరాడు రాజారాం.

గుర్నాథం పంతానికి సిగరెట్ వెలిగించి పొగ మింగి కళ్ళల్లో నీళ్ళు తిరిగేలా దగ్గి నానా తంటాలు పడ్డాడు.

గోవిందంగాడు సిరికి ఇదంతా వివరంగా చెప్పి వుంటాడు. అందుకే సిరి కోపంతో పొగలు కక్కుతోంది!

ప్రతి రాత్రి ఒకే కంచంలో వడ్డించుకు తినడం అలవాటు. ఈరోజు సిరి రెండు వేరు వేరు కంచాలలో ఇద్దరికీ వడ్డించింది.

''నేను టీ టైంలో సిగరెట్ తాగానని గోవిందంగాడు చెప్పినందుకేనా ఈ కోపం! ఒక సిగరెట్ తాగితే నోరేమీ కంపుకొట్టిపోదు. అందుకని నువ్వు వేరే కంచం పెట్టుకోవాలా?'' తీవ్రంగా అన్నాడు గుర్నాథం.

సిరి నోరు మెదపలేదు.

అన్నంలో మజ్జిగ పోసేసుకుని లేచిపోయింది!

బెడ్‌రూంలో రోజూలా తమలపాకు చిలకలు చుట్టి గుర్నాథం నోటికి అందించలేదు.

ఆఫీస్ టైపిస్ట్ లూసీ చిలకలా వుంటుంది. జీన్స్, పంజాబీ డ్రెస్‌లు మాత్రమే వేస్తుంది. ఏం వేసుకోకుండా రావడానికి కూడా తను రెడీ అన్నట్లుగా వుంటుంది. అటువంటి వాళ్ళని పెళ్లిచేసుకోవడం అంటే అభ్యంతరంగానీ, ఆ అందాలు ఆస్వాదించడానికి ఎటువంటి మొహమాటం లేదు గుర్నాథంకి.

లూసీని చూస్తేనే ఎందుకో నోట్లో నీళ్ళూరతాయి గుర్నాథంకి. అయితే లూసీ కళ్ళకి ఆఫీసర్ ర్యాంక్ వాళ్ళకన్నా తక్కువ వాళ్ళు ఆనరు.

అటువంటి లూసీ, పనిగట్టుకుని గుర్నాథం టేబుల్ దగ్గరకొచ్చి, ''నీతో మాట్లాడాలి, ఓసారి రా గురూ'' అంటూ గుర్నాథంని లంచ్‌రూంలోకి చేయిపట్టుకుని తీసికెళ్ళింది.

''ఈరోజు ప్యూన్ గఫూర్ కూడా రాలేదు. నాకో సహాయం చేయాలి గురూ!'' అద్దంలో చూసుకుంటూ లిప్‌స్టిక్ సరిచేసుకుంటోంది లూసీ.

గుర్నాథంని తను 'గురూ' అనే పిలుస్తుంది.

''చెప్పు లూసీ, నీ కోసం ఏం చేయమన్నా చేస్తాను'' ఆవేశంగా పిడికిలి బిగించాడు గుర్నాథం. ''నువ్వేమీ మొహమాటపడకు. ఫీల్ ఫ్రీ''

''నాకో సానిటరీ నాప్‌కిన్ తెచ్చిపెట్టాలి అర్జంట్''

గుర్నాథంకి ఆవిడ చెబుతున్నది అర్థం కాలేదు.

''నాప్‌కిన్ దొరక్కపోతే కర్చీఫ్ అయినా ఫరవాలేదా?''

''ముందు కర్చీఫ్‌తో నోట్లోంచి కారుతున్న ఆ చొంగని తుడుచుకో!'' కోపంగా అంది లూసీ. ''నాకు కావలసింది సానిటరీ నాప్‌కిన్. మీ ఆవిడకి ఎప్పుడూ తెచ్చిపెట్టలేదా?''

గుర్నాథంకి ఆ సంగతి అర్థం అయీ కానట్లుగా వుంది.

అప్పుడప్పుడు సినిమాల్లోనూ, టీవీలోనూ చూసిన యాడ్స్ గుర్తుకు వచ్చాయి. సిరి పాత చీరలే చింపుకుంటుంది. గుర్నాథం ఇటువంటివి ఎప్పుడూ కొని ఎరగడు.

''నాకు 'ఫలానా బ్రాండ్'దే కావాలి. వెంటనే తేవాలి సుమా! ఇలా పిలిచి పనిచెప్పినందుకు కోప్పడకు గురూ'' గుర్నాథం బుగ్గల మీద చిటికేసింది లూసీ.

అదే మహాభాగ్యంగా, లూసీ పర్స్ జిప్ లాగబోతూంటే స్వయంగా చేయిపట్టుకుని ఆపి, ఆమె చెప్పిన బ్రాండ్ పేరు మరచిపోకుండా మననం చేసుకుంటూ సీట్ దగ్గరికొచ్చాడు గుర్నాథం.

సీట్‌మీద ఫైల్స్ సర్దుతూంటే ఇంటర్‌కమ్‌లో కరిచినట్లుగా పిలిచాడు ఆఫీసర్. ఆయనకి శాడిస్ట్ దుర్వాసుడని పేరు. ఆయన సబార్డినేట్స్‌ని నోటికి వచ్చినట్లు తిడతాడు. అయినా శాంతపడడు. ఎవరిచేత వాళ్ళని మళ్ళీ తిట్టిస్తేనేగానీ ఆయనకి తృప్తిగా వుండదు!

''నువ్వు వెధవవి!'' అంటాడు.

తరువాత ''నువ్వెవరివి?'' అంటూ గుచ్చి గుచ్చి అడుగుతాడు.

తిట్లు తిన్నవాళ్ళు, ''నేను వెధవని'' అంటూ తల దించుకోవాలి. అప్పుడు ఆయనకి సంతోషం.

భయం భయంగా ఆయన కేబిన్‌లోకి వెళ్ళాడు గుర్నాథం.

''ఏమిటి ఫైల్‌లో ఇన్ని తప్పులు? టెన్త్‌లో నిన్ను ఇంగ్లీష్‌లో పాస్‌చేసిన వెధవని షూట్ చేసి పారేయాలి. ఒక నోట్‌లో పది స్పెల్లింగ్ మిస్టేక్స్, పాతిక గ్రమటికల్ మిస్టేక్స్! ఛీ ఛీ గుమాస్తాగిరికి నువ్వు అన్‌ఫిట్'' అన్నాడు దాదాపుగా ఫైలు గుర్నాథం మొహం మీదికి గిరాటు వేస్తూ ఆఫీసర్.

గుర్నాథం తల దించుకున్నాడు.

''చెప్పు... గుమస్తాగిరికి నువ్వు'' రెట్టించాడు ఆఫీసర్.


''కమ్ ఫిట్'' లూసీ చెప్పిన బ్రాండ్ పేరే గుర్నాథం బుర్రలో తిరుగుతోంది.

''వ్వాట్?'' అదిరిపడ్డాడు ఆఫీసర్.

''టుడే అయామ్ నాట్ వెల్! టుమారో ఐ విల్ బి 'కమ్ ఫిట్''. ఎప్పుడు వచ్చాడో వెనకే వున్న గోవిందంని తోసుకుని వెళ్ళిపోయాడు గుర్నాథం.

తరువాత ఆ బ్రాండ్ శానిటరీ నాప్‌కిన్ కోసం ఆటోలో నాంపల్లి నుంచి కోఠీ దాకా తిరిగి ఒక మారుమూల మెడికల్ షాప్‌లో ఎలాగో దాన్ని సంపాదించి, ఆసరికే మధ్యాహ్నం మూడు కావడంతో కోఠీ తాజ్‌మహల్ హోటల్‌లో టిఫిన్ చేసి, ఆఫీస్‌కి తిరిగి వచ్చాడు.

లంచ్‌రూంలో కవర్‌లో వున్న ఆ పాకెట్‌ని లూసీకి ఇస్తూంటే, మంచి



నీళ్ళు తాగడానికి వచ్చిన గోవిందం చూడనే చూశాడు.

''ఏమిటి? లూసీకి ప్రత్యేకంగా స్వీట్‌పాకెట్ ఇస్తున్నావ్. ఏమిటి విశేషం?''

గుర్నాధంకి ఏం జవాబు చెప్పాలో తెలియ లేదు.

''మహా పిసినారి మా గురూ! స్వీట్స్ కూడా ఇస్తాడా? అతను స్వీట్ ఇవ్వాలంటే ఇటువంటి ప్యాకెట్ భార్యకి తెచ్చిచ్చే అవసరం వుండకూడదు. ఇది సానిటరీ నాప్‌కిన్‌లే!'' అంది లూసీ తేలిగ్గా నవ్వేస్తూ.

గుర్నాధం ఆలోచిస్తున్నాడు. గోవిందం పై విషయాలేవో సిరి చెవిలో వూది వుంటాడు.

సిరి బెడ్ ఆ చివరికి జరిగి, అవైపుకి తిరిగి పడుకుని వుంది!

''నా ఇంగ్లీషులో పరమ బూతులున్నాయని మా ఆఫీసర్ తిట్టాడని ఆ గోవిందం చెప్పాడు కదూ!'' మంచం మీద కూర్చుంటూ అన్నాడు గుర్నాధం.

సిరిలో ఉలుకూ పలుకూ లేదు.

గుర్నాధం పడుకున్నాడు.

సిరి మరికాస్త అవైపు జరిగిపోయింది.

''టైపిస్ట్ లూసీ కోసం, రెండుగంటల సేపు బజారంతా తిరిగి కమ్ ఫిట్ తెచ్చానని చెప్పివుంటాడు దొంగపీనుగ'' తనలోతాను అనుకున్నట్లుగా అన్నాడు గుర్నాధం.

అతని మాటలు వినడం ఇష్టం లేనిదానిలా దుప్పటితో పూర్తిగా ముసుగు పెట్టేసింది సిరి.

ఆఫీస్ కాగానే రాజారాంతో మలయాళీ సినిమాకి చెక్కేసాడు తను. అలా వెళ్ళడం అలవాటే. సిరికి మాత్రం ఆఫీస్‌లో పనితో ఆలస్యం అయిందని చెబుతాడు.

''నేను ఆఫీస్‌నుంచి మలయాళీ సినిమాకి వెళ్ళానని చెప్పాడా ఆ రాస్కెల్! దానికింత కోపం తెచ్చుకోవాలా? చెప్పు, ఎందుకింత కోపం. కారణం చెప్పు!'' సిరిని తనవైపు తిప్పుకోవాలని విశ్వప్రయత్నం చేసాడు గుర్నాధం.

సిరి గుర్నాధం చేతిని విదిలించి కొట్టింది.

ఆమె అప్పుడే కాదు, ఈనాటికీ తన కోప కారణం గుర్నాధంకి చెప్పలేదు! ఇక ఎప్పటికీ చెప్పదు కూడా.

''ఇంతకీ నీకు మీ ఆయన మీద అంత కోపం ఎందుకు వచ్చినట్లు?'' టేబుల్‌మీద బుక్స్ సర్దుతూ అడిగింది పరిమళ.

''చెప్పుకోడానికి నాకు సిగ్గు బాబూ!'' మొగ్గలా ముడుచుకుపోయింది సిరి.


''అదేం?'' ఆశ్చర్యంగా అడిగింది పరిమళ.

''అప్పుడు అమాయకురాలిని కాబట్టి కోపం తెచ్చుకున్నాను''

''ఇప్పుడు కాదా?'' నవ్వింది పరిమళ.

కాదన్నట్లుగా తల ఊపింది సిరి.

''నేను మీ దగ్గర కుర్మా చేయడం నేర్చుకోడానికి నాలుగు రోజులు పట్టింది. ఆరోజు పూరీలు, కుర్మా చేసి టిఫిన్ బాక్స్‌లో సర్ది ఇచ్చాను.



ఆయన టిఫిన్ తినకుండా బాక్స్ వెనక్కి తీసుకు వచ్చినందుకు కోపం వచ్చింది! ఒకందుకు అది మంచిదే అయింది. ఆయన ఆఫీస్‌లో వెలగబెట్టే ఘనకార్యాలు ఆయన నోటిద్వారానే తెలిశాయి. నేను ఎంత అజ్ఞానంలో వున్నానో అర్థం అయింది. నా కోప కారణం తెలుసుకునే ప్రయత్నంలో తన గుట్టు తానే రట్టు చేసుకున్నారు ఆయన!''

''అవును సిరీ, ఈ మగవాళ్ళని అనవసరంగా నెత్తిన ఎక్కించుకోకూడదు. ఎంతలో వుంచాలో అంతలోనే వుంచాలి. ఇక టైం వేస్ట్ చేయక పుస్తకాలు తీయి!'' అంది పరిమళ.

ఇప్పుడు సిరి రోజులో ఎక్కువ భాగం పరిమళ ఇంట్లోనే గడుపుతోంది. కొత్త మసాలా వంటలు నేర్చుకోడానికి కాదు, ప్రైవేటుగా డిగ్రీ చదవడానికి.

ఇంట్లో ఓవర్ యాక్షన్ చేయడం లేదు. గుర్నాధం కాళ్ళు పిసకడం, చేతులు నొక్కడం, నోటికి ముద్దలు అందించడం, తల రుద్దడం అన్నీ బంద్! గుర్నాధంకి ఇంటిపనుల్లో సగం నెత్తిన వేసుకోక తప్పలేదు.

ఆరోజు రైతుబజార్‌లో పరిమళ మొగుడు కనబడితే, ''నాకు కూడా మీకున్న డిగ్రీ వచ్చేసింది సార్!'' అంటూ బావురుమన్నాడు గుర్నాధం.

''నాకున్న డిగ్రీయా? అదేంటి? దానికి ఈ ఏడుపెందుకు?'' విచిత్రంగా చూశాడు పరిమళ మొగుడు.

''అదేసార్! ఎం.బి.బి.ఎస్. మెంబరాఫ్ భార్యా బాధితుల సంఘం!'' ఈసారి ఏడ్వలేక నవ్వాడు గుర్నాధం.

అదండీ- మన కోనసీమ కుర్రాడు మిస్టర్ గుర్నాధం, ఎం.బి.బి.ఎస్. కథ! ఈ కథ చదివిన కుటుంబరావు లందరికీ త్వరలో ఎం.బి.బి.ఎస్. డిగ్రీ ప్రాప్తిరస్తు!

☆

## హిందీలో బిజీ రంభ

**రంభకి బాలీవుడ్‌లో ఈమధ్య క్రేజ్ పెరిగింది. విజయోత్సాహంతో చిరునవ్వులు చిందిస్తూ ఆమె పలికిన పలుకులివి.**

**సల్మాన్‌ఖాన్‌తో నేను నటించిన రెండు చిత్రాల తర్వాత హిందీ సినిమా ఏదీ హిట్ కాకపోవడంతో కొద్దిగా నిరుత్సాహపడిన మాట వాస్తవం. కొన్ని సినిమాలు ఫ్లాపయినంత మాత్రాన నా పరిస్థితి తారుమారు కాదు. ఇక నెంబర్‌వన్ అంటారా? దాని గురించి నేను ఏనాడూ పట్టించుకోలేదు. కొత్తగా మరో మూడు హిందీ సినిమాలు త్వరలో ప్రారంభం కానున్నాయి. ఇలా హిందీలో బిజీగా వున్నాను. అవకాశాలు వస్తే తెలుగులోనూ నటిస్తాను-అంటోంది రంభ.**

**-మానస**